ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 15.12.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఏడు రోజుల పాటు పర్యటిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు.

3. ఈ రోజు లోక్ సభలో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును సంయుక్త పార్లమెంట్ కమిటీ - JPC పరిశీలిస్తుంది.

4. గత 11 ఏళ్లలో దేశంలో సౌర విద్యుత్ ఉత్పత్తి 46 శాతం పెరిగిందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

-------------------------------

## PREZ-VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఏడు రోజుల పాటు పర్యటిస్తారు. రేపు కర్ణాటకలోని మాలవల్లిలో ఆది జగద్గురు శ్రీ శివరాత్రేశ్వర శివయోగి మహాస్వామి వారి 1066వ జయంతి ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. 17వ తేదీన తమిళనాడులోని వెల్లూరు స్వర్ణ దేవాలయంలో దర్శనం, హారతిలో పాల్గొంటారు. ఆ తర్వాత, శీతాకాల విడిది కోసం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్‌లోని బొలారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. ఈ నెల 19వ తేదీన హైదరాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.

20వ తేదీన, బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే 'భారతదేశం శాశ్వత జ్ఞానం శాంతి ప్రగతికి మార్గాలు' అనే సదస్సులో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

**NSD**

----------------------------

**REV PM- THREE NATION VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. మోదీకి జోర్డాన్ ప్రధానమంత్రి డాక్టర్ జాఫర్ హసన్ స్వాగతం పలికారు. కింగ్ అబ్దుల్లా II బిన్ అల్ హుస్సేన్ ఆహ్వానం మేరకు 37 ఏళ్ల విరామం తర్వాత భారత ప్రధానమంత్రి - జోర్డాన్‌లో ద్వైపాక్షిక పర్యటన జరుపుతున్నారు. ఇరు దేశాలు దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

పర్యటనకు బయలుదేరే ముందు మోదీ మాట్లాడుతూ... కింగ్ అబ్దుల్లా, జోర్డాన్ ప్రధానమంత్రి జాఫర్ హసన్‌తో చర్చలు జరుపుతానని తెలిపారు. భారత్-జోర్డాన్ సంబంధాలకు తోడ్పాటు అందించిన అమ్మాన్‌లోని ప్రవాస భారతీయులను కూడా మోదీ కలుసుకుంటారు.

అమ్మాన్ నుండి ప్రధానమంత్రి రేపు ఇథియోపియా రాజధాని నగరం అడిస్ అబాబాకు వెళ్తారు. అక్కడ ఇథియోపియా ప్రధానమంత్రి డాక్టర్ అబియ్ అహ్మద్ అలీతో చర్చలు జరుపుతారు. మోదీ అక్కడి భారతీయ ప్రవాసులను కలుసుకుని, పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో కూడా ప్రసంగిస్తారు.

పర్యటన చివరి దశలో మోదీ బుధవారం ఒమన్‌లోని మస్కట్‌కు చేరుకుంటారు. ఈ పర్యటన భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతోంది. మస్కట్‌లో మోదీ - ఒమన్ సుల్తాన్‌తో చర్చలు జరిపి, అక్కడి భారతీయ ప్రవాసుల సమావేశంలో ప్రసంగిస్తారు.

**NSD**

----------------------------

**REV. LS - VIKSIT BHARAT BILL**

ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్లు - 2025ను - పరిశీలన కోసం సంయుక్త పార్లమెంటు కమిటీకి పంపారు.

ఈ మధ్యాహ్నం రెండవసారి వాయిదా అనంతరం లోక్‌సభ సమావేశమైనప్పుడు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బిల్లును ప్రవేశపెట్టారు. కాగా ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంటరీ వ్యవహారాల సలహా కమిటీ సమావేశంలో అనేక మంది ఎంపీలు - బిల్లుపై విస్తృత సంప్రదింపులను జరపాలని కోరినట్లు చెప్పారు. వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం బిల్లును విస్తృత సంప్రదింపుల కోసం జెపిసికి పంపాలని ప్రతిపాదించిందని అన్నారు. కమిటీ ఏర్పాటు కోసం సభ్యులను నియమించాలని రిజిజు స్పీకర్‌ను అభ్యర్థించారు.

వికసిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్లు విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలకు బోధన, అభ్యాసం, పరిశోధన, ఆవిష్కరణలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

**బైట్ ప్రధాన్**

**NSD**

-----------------------------

**EVE RS-ELECTION REFORMS**

రాజ్యసభ ఈరోజు ఎన్నికల సంస్కరణలపై చర్చను తిరిగి ప్రారంభించింది. చర్చలో పాల్గొన్న AIADMKకి చెందిన డాక్టర్ ఎం తంబిదురై మాట్లాడుతూ.. ఖచ్చితమైన ఓటర్ల జాబితా - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమైన ప్రక్రియలలో ఒకటని, రాజకీయ పార్టీలకు ప్రచారం చేయడానికి సరైన అవకాశం ఇవ్వాలి అని ఆయన అన్నారు. YSRCPకి చెందిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో న్యాయం, ఫలితాల్లో స్పష్టత, పారదర్శకత ఉండాలని ఎన్నికల సంస్కరణలు నిరూపిస్తాయని అన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో CCTV ఫుటేజ్‌లను బహిరంగపరచడం, ప్రత్యక్ష వెబ్‌కాస్టింగ్‌ను అందించడం తప్పనిసరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. RJDకి చెందిన సంజయ్ యాదవ్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్‌ను మరింత బలోపేతం చేసి, రాజకీయ పార్టీలను

బాధ్యతాయుతంగా చేసి, ఎన్నికల సమయంలో డబ్బును పంచడాన్ని తొలగించే కొత్త తరం సంస్కరణలు అవసరమని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన కెఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**NSD**

----------------------------

**RS - MSME**

ఉద్యామ్ పోర్టల్‌లో ఇప్పటివరకు ఏడు కోట్లకు పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నమోదు చేసుకున్నాయని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ అన్నారు.  ఇవి దేశవ్యాప్తంగా సుమారు 31 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. ఈరోజు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి... సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, పరిశ్రమలను స్థాపించడానికి సహాయం చేయడానికి 2020లో ఉద్యామ్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటివరకు తమ మంత్రిత్వ శాఖ పది లక్షల మందికి పైగా ప్రజలకు గ్రాంట్లు అందించి సహాయం చేసిందని, అలాగే చిన్న పరిశ్రమలను స్థాపించడానికి కోటి మందికి పైగా ప్రజలకు రుణాలు ఇచ్చిందని సభకు తెలియజేశారు. తద్వారా ప్రభుత్వం వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి సహాయపడుతోందని మంత్రి అన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా 12 లక్షల మంది కళాకారులు లబ్ధి పొందారని, 2028 చివరి నాటికి సుమారు 30 లక్షల కళాకారుల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి చెప్పారు.

**NSD**

----------------------------

**EVE GOYAL MEDIA BRIEFING**

గత 11 ఏళ్లలో దేశంలో సౌర విద్యుత్ ఉత్పత్తి 46 శాతం పెరిగిందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో ఇంధన రంగంలోని పరిణామాలపై మీడియాతో మాట్లాడుతూ మంత్రి.. భారత్ ఇప్పుడు బొగ్గు శుద్ధిలో నాల్గవ అతిపెద్ద కేంద్రంగా ఉందని, గత సంవత్సరం ఒక బిలియన్ టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి జరిగిందని, దిగుమతులు ఎనిమిది శాతం తగ్గాయని పేర్కొన్నారు. పవన విద్యుత్ సామర్థ్యం ఇప్పుడు 53

గిగావాట్లకు పెరిగిందని కూడా మంత్రి తెలిపారు. 2014 నుండి ప్రభుత్వం కేవలం ఫలితాలపైనే దృష్టి సారించిందని, గత పదకొండు సంవత్సరాలలో ఇంధన రంగంలో భారీ మార్పులు వచ్చాయని గోయల్ చెప్పారు.

**BYTE – PIYUSH GOYAL**

**NSD**

----------------------------

**IMD WEATHER**

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు చలిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఈశాన్య ప్రాంతాల్లో రేపటి వరకు దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అండమాన్, నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------------

**GAURAV::DIVYA** **DPP**
**15.12.2025**

**RS - MSME**

Micro, Small and Medium Enterprises Minister Jitan Ram Manjhi has said that over seven crore small and medium enterprises have been registered on the Udyam portal so far, providing employment to about 31 crore people across the country. Replying to supplementaries during the Question Hour in the Rajya Sabha today, Mr Manjhi said, the Udyam portal was launched in 2020, to help individuals set up medium, small and micro enterprises. He informed the House that the Ministry has so far helped more than ten lakh people by providing grants and also given loans to more than one crore people to set up small enterprises. The Minister said,

through this initiative the government is helping them to come out of the poverty line. He said, 12 lakh artisans have benefited from Vishwakarma Scheme and the government has set a target to provide benefits to approximately 30 lakh artisan families by the end 2028.

**(Byte - Jitan Ram Manjhi)**

**<><>DIPENDRA/1336 HRS**

**SANJIO EP-I 15.12.2025**

**REV PM- THREE NATION VISIT**

**Prime Minister Narendra Modi arrived in Amman, Jordan a short while ago. Mr Modi was received by the Prime Minister of Jordan, Dr. Jafar Hassan and accorded a ceremonial welcome. In a post on social media platform 'X', Prime Minister Modi said he is Thankful to Mr. Jafar Hassan, for the warm welcome at the airport. Mr. Modi said he is sure that this visit will boost bilateral linkages between both nations.**

**At the invitation of King Abdullah II Bin Al Hussein, Prime Minister Modi is on full-fledged bilateral visit to Jordan which is taking place after a span of 37 years. Both countries are celebrating the 75th anniversary of the establishment of diplomatic relations.**

**This is the first leg of his three country visit to Jordan, Ethiopia, and Oman.**

In his departure statement, the Prime Minister said that he will hold detailed discussions with King Abdullah and Prime Minister of Jordan Jafar Hassan in the first leg of his visit. Mr. Modi will also meet the vibrant Indian community in Amman, who have made significant contributions to India-Jordan relations. Mr Modi's visit coincides with the 75th anniversary of the establishment of diplomatic relations between the two countries.

From Amman, the Prime Minister will go to Addis Ababa, the capital city of Ethiopia tomorrow. He will hold detailed discussions with the Prime Minister of Ethiopia Dr. Abiy Ahmed Ali, in Addis Ababa. Mr Modi will meet the Indian Diaspora and will also address the Joint Session of Parliament.

On the final leg, Mr Modi will reach, Muscat, Oman on Wednesday. The visit will mark 70 years of the establishment of diplomatic ties between India and Oman. In Muscat, Mr Modi will hold discussions with the Sultan of Oman and will also address a gathering of the Indian diaspora in Oman.

**<><><> CB/SUPARNA WHATAPP/NET/1738**

**SANJIO EP-I**
**15.12.2025**
**PREZ-VISIT**

President Droupadi Murmu will be on a seven day visit to Karnataka, Tamil Nadu and Telangana from tomorrow. The President will inaugurate the 1066th Jayanthi celebrations of Adi Jagadguru Sri Shivarathreeshwara Shivayogi Mahaswamiji at Malavalli, Karnataka tomorrow. On 17th she will perform darshan and aarti at the Golden Temple, Vellore, Tamil Nadu. Later, she will reach Rashtrapati Nజ

ilayam, Bolarum, Secunderabad, for a winter sojourn. The President will inaugurate the National Conference for the Chairpersons of Public Service Commissions, organised by the Telangana Public Service Commission at Hyderabad on 19th of this month. On 20th, President Murmu is also scheduled to address a conference on 'Timeless Wisdom of Bharat: Pathways of Peace and Progress', organised by Brahma Kumaris Shanti Sarovar to mark its 21st Anniversary at Hyderabad.

**<<<>>> SHIVANG/ NITIKA/ 1744 HRS**

**SANJIO EP-I 15.12.2025**
**EVE GOYAL MEDIA BRIEFING**

Commerce and Industry Minister Piyush Goyal today highlighted that solar power in the country has increased by 46 percent in the last 11 years. Briefing media on developments in energy sector in New Delhi today, India is now the fourth largest refining hub of coal, highlighting more than one billion tonnes coal production last year and reduction in imports by eight percent. The Minister also highlighted that wind energy capacity has now increased to 53 Gigawatts. Mr Goyal underlined that since 2014, the government has only focused on outcomes and the energy sector has undergone massive changes in the last eleven years.

**(BYTE- GOYAL in GNR MAIL)**

**BHANU/1745**

**SANJIO::RZ EPP**
**15.12.2025**
**EVE RS-ELECTION REFORMS**

The Rajya Sabah today resumed discussion on Election Reforms. Participating in the discussion, Dr M Thambidurai of AIADMK said that clean and accurate electoral rolls strengthens democracy and transparency empowers voters. He said, the election campaign is one of the important process and the political parties must be given the proper chance for campaigning. He said, Election Commission is a very vital part of the healthy democratic system.

Y V Subba Reddy of YSRCP said that electoral reforms is a continuous reforms emphasizing that there should be fairness in conduct of elections, clarity in outcomes and transparency in public disclosure. He demanded mandatory making public CCTVs footage of elections and provision of Live webcasting across all polling stations. The discussion is underway.

**Sanjay Yadav of RJD emphasized that the country's electoral reforms required a new generation of reforms which further strengthen the Election Commission and make the political parties responsible and eliminate the use of money power during the elections.**

**H D Devegowda of JD(S) criticized the opposition for making allegations against the Narendra Modi government over rectification of electoral rolls.**

**KR Suresh Reddy of BRS demanded reforms in anti defection law. He also said, BRS is in favour of One Nation One Election theory.**

**Sanjay Jha of JD(U) said that his party is largely in support of conducting election through EVMs. He said, in Bihar, the Special Intensive Revision exercise was done for the purification of electoral rolls and names were deleted only on the basis of death of voters and migration of people.**

**Murli Milind Deora of Shiv Sena said SIR is a timely and**

**essential process.**

**Prof. Ram Gopal Yadav of Samajwadi Party said that elections should be held through ballot.**

**The discussion is underway.**

**<><><> ANAND/ DIPENDRA/ SUPARNA/ 1636 HRS**

**TRIPTI::DIVYA EPP 15.12.2025**

**REV. LS - VIKSIT BHARAT BILL**

The Viksit Bharat Shiksha Adhishthan Bill, 2025 which was introduced in the Lok Sabha today has been referred to the Joint Committee of Parliament (JPC) for further scrutiny.

When the Lok Sabha assembled after the second adjournment at 2 PM, Union Education Minister Dharmendra Pradhan introduced the Bill. However, the opposition members opposed the introduction of the bill. Parliamentary Affairs Minister Kiren Rijiju said that during the Business Advisory Committee meeting, several MPs had emphasized wider consultations on the Bill. He said, considering their request, the government has proposed to send the Bill to the JPC for wider consultation. Mr Rijiju requested the speaker to appoint members for the constitution of the committee.

**The Viksit Bharat Shiksha Adhishthan bill aims to empower the Universities and other higher educational institutions to achieve excellence in teaching, learning, research and innovation. The bill seeks to constitute a Viksit Bharat Shiksha Adhishthan, to facilitate the Universities and other higher educational institutions to become independent self-governing institutions. It is also intended to promote excellence through a robust and transparent system of accreditation and autonomy.**

**The Viksit Bharat Shiksha Adhishthan Bill, 2025 provides for the constitution of a Viksit Bharat Shiksha Adhishthan along with the three Councils, namely, the Viksit Bharat Shiksha Viniyaman Parishad, the Viksit Bharat Shiksha Gunvatta Parishad and the Viksit Bharat Shiksha Manak Parishad to enable and empower Universities and other higher educational institutions to achieve excellence in teaching, learning, research and innovation. The Bill further provides for repealing the University Grants Commission Act, 1956, the All India Council for Technical Education Act, 1987**

**and the National Council for Teacher Education Act, 1993.**

**The Viksit Bharat Shiksha Adhishthan will pave the way for Atmanirbharta in the higher education sector and create a talent pool of students. This will facilitate empowerment of youth by developing critical and innovative thinking with focus on reskilling and upskilling.**

**<><>BHUPENDRA/ANAND/DIPENDRA/1543**